నడిగడ్డలో వికసించిన గులాబీ

- గద్వాలలో బీఆర్ఎస్ సంబరాలు
- బాణాలు కాల్చి, మిఠాయిల పంపిణీ
- గ్రామాల్లో విజయోత్సవ ర్యాలీలు
- ప్రజా విజయంగా అభివర్ణించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి





విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కార్యకర్తలు

గద్వాల నియోజకవర్గంలో రౌండ్ల వారీగా ఓట్ల లెక్కింపు

రౌండ్	బీఆర్ఎస్ అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి	కాంగ్రెస్ అభ్యర్థి సరిత	బీజేపీ బోయశివారెడ్డి	మెజార్టీ
1	3335	3181	338	154
2	7445	6446	829	999
3	12175	9800	1141	2375
4	16317	13616	1346	2701
5	21358	17116	1512	4242
6	25732	21192	1698	4540
7	30472	24592	1842	5880
8	35628	28019	2166	7609
9	40214	32020	2408	8194
10	45639	35999	2587	9640
11	49538	39880	2791	9658
12	54024	44913	2993	9111
13	57601	48854	3189	8747
14	61579	52886	3456	8693
15	65851	57502	3714	8349
16	70288	63078	4184	7210
17	74173	67383	5001	6790
18	78617	71802	5628	6815
19	82566	75445	6658	7121
20	86611	78873	6944	7738
21	91096	83333	7174	7763
22	93720	86039	7422	7681

గద్వాల రూరల్: గద్వాలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి విజయం సాధించడంతో ఆ పార్టీ నేతలు ఆనందంలో మునిగిపోయారు. బాణా సంచా పేల్చుతూ, రంగులు చల్లుకుంటూ, మిఠాయిలు తినిపించుకున్నారు. గెలుపు ఖాయమైన వెంటనే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తన అనుచర గణంతో వాహనంలో కౌంటింగ్‌సెంటర్‌కు వచ్చారు. ఈ సందర్భంగా కౌంటింగ్ సెంటర్ వద్ద పార్టీ కార్యకర్తలు, అభిమానులు కృష్ణమోహన్‌రెడ్డిని పైకెత్తి జేజేలు పలికారు. ఆయన గద్వాల ఆర్వో చేతుల మీదుగా గెలుపు పత్రాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తన విజయం ప్రజావిజయమని, తనను గెలిపించిన ప్రతిఒక్కరికి శిరస్సు వంచి నమస్కారం తెలుపుతున్నానన్నారు. గద్వాల ప్రాంతం కర్ణాటక సరిహద్దులో ఉండడంతో కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఎలా మోసం చేసిందో ఆ ప్రాంతం రైతులు ఇక్కడికి వచ్చి తెలియజేశారన్నారు. దీంతో చాలా మంది రైతులు కాంగ్రెస్ పార్టీని నమ్మలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ అమలు చేసిన వివిధ రకాల సంక్షేమాభివృద్ధి పథకాలు కూడా తన విజయానికి దోహదం చేశాయన్నారు. సీఎంగా కేసీఆర్ పదేళ్లలో వ్యవసాయానికి, రైతులకు పెద్ద ఎత్తున అండగా నిలబడ్డారని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి సాగువిస్తీర్ణాన్ని పెంచారన్నారు. తనపై నమ్మకం పెట్టిన కేసీఆర్ తనకు దైవంతో సమానమని, కష్టాల్లో ఉన్న పార్టీకి తన వంతు అండగా నిలబడి మళ్లీ ప్రజల మనస్సు చూరగొని బీఆర్ఎస్ పార్టీకి పూర్వవైభవం తీసుకొచ్చేలా కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి స్థానికేతురాలు కావడంతో గద్వాల ప్రజలు స్థానికుడినైన తనను ఆదరించారని, ఇందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.

కేటీదొడ్డి: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకుల సంబరాలు అంబరాన్నంటేలా ని ర్వహించారు. కేటీ దొడ్డి మండల కేంద్రంలోని గువ్వలదిన్నె, కొండాపురం, నందిన్నె, చింతలకుంట, మైలగడ్డ, రంగాపురం, వెంకటాపురం, కుచినెర్ల, పాగుంట, ఇర్కిచేడు, వి విధ గ్రామాలలో ఎమ్మెల్యే పోటీలలో మూడు ప్రధాన పార్టీలు పోటీలో నిలిచాయి. ఈ పోటీలో ప్రజలు టీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి విజయాన్ని అందించారు. కౌటింగ్‌హాల్ బయట ఉన్న బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు చేశారు. కేరింతలు ఈలలతో సందడి చేశారు. ఈ సందర్భంగా ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తనను గెలిపించిన ఓటర్లకు టీఆర్ఎస్ అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపా రు. మండలంలోని గ్రామాల యువత, పార్టీ శ్రేణు లు బైక్ ర్యాలీ నిర్వహించి బాణాసంచాను పేల్చా రు. విజయం సాధించిన బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి బీఆర్ఎస్ శ్రేణులు స్వీట్లు పంచారు. కార్యక్రమంలో ఎంపీపీ మనోరమ, జెడ్పీటీసీ రాజశేఖర్, వైస్‌ఎంపీపీ రామకృష్ణనాయుడు, మండల అధ్యక్షుడు ఉరుకుందు, గోవిందు, హన్మంతు, నసీర్, నారాయణ, కొండన్న, గోపి, వీరేష్ పాల్గొన్నారు.

ధరూరు: శాసనసభ ఎన్నికల ఫలితాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి విజయం సాధించడంతో సంబరాలు చేసుకున్నా రు. మండల కేంద్రంలో భారీ ర్యాలీతో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బా ణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. మండలంలోని ర్యాలంపాడులోనూ మండల వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి బాణా సంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పద్మావెంకటేశ్వరరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు డీఆర్ విజయ్ కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, డీఆర్ శ్రీధర్, తిరుమల్‌బాస్, రాములు, సంజీవ్, చిరు, భాస్కర్‌రెడ్డి, లాజర్, తిమ్మప్ప, ఈశ్వర్, నాగరాజు పాల్గొన్నారు.



ధరూరులో బీఆర్ఎస్ నాయకుల సంబరాలు



కేటీదొడ్డిలో..



బీఆర్ఎస్ గెలుపుతో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

గట్టుపై పట్టును నిలబెట్టుకున్నారు

గట్టు: గట్టుపై పట్టును బీఆర్ఎస్ శ్రేణులు సడలకుండా నిలబెట్టుకున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గట్టుపై పట్టును సాధించి తనకు తిరుగులేదని నిరూపించుకుంది. 27 గ్రామ పంచాయతీల్లో మేజర్ పంచాయతీల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటర్లు మద్దతు పలికారు. మొత్తం 55 పోలింగ్ బూతుల్లో 46,773 మంది ఓటర్లకు గాను 39,523 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 84.50 శాతం పోలింగ్ నమోదైంది. ఇందులో బీఆర్ఎస్ పార్టీకి 18,823 ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీకి 14,621 ఓట్లు వచ్చాయి. మండలంలో బీఆర్ఎస్ పార్టీకి 4202 ఓట్ల మెజార్టీ లభించింది. గట్టు, గంగిమాన్‌దొడ్డి, సల్కాపురానికి సంబంధించి 680 ఓట్ల మెజార్టీ బీఆర్ఎస్‌కు దక్కింది. బల్గెరలో 646, మాచర్లలో 461, ఇందువాసిలో 500, బోయలగూడెంలో 275, పెంచికలపాడులో 233, ఆరగిద్దలో 228 ఓట్ల మెజార్టీ బీఆర్ఎస్ పార్టీ దక్కించుకుంది. కాంగ్రెస్ పార్టీకి చాగదోణలో 151 ఓట్లు, ఆలూరులో 324 ఓట్ల మెజార్టీ లభించింది. మిట్టదొడ్డి 118 బూత్‌లో 51, ఆరగిద్ద 138లో 18, తప్పెట్లమొర్సు 140 బూత్‌లో 11, రాయాపురం 94 బూత్‌లో 91 ఓట్ల ఆధిక్యం లభించింది. గట్టు మండలం బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటగా మారింది. మండలంలో మెజార్టీ లభించడంతో బీఆర్ఎస్ శ్రేణులు సంబరాల్లో మునిగి తేలారు.

బీజేపీ శ్రేణుల సంబరాలు

ఎర్రవల్లిచౌరస్తా: ఎర్రవల్లి మండలంలోని వేముల గ్రామంలో ఆదివారం బీజేపీ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఇటీవల ఐదు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లో అత్యధిక ఎమ్మెల్యే స్థానాలు గెలిచి ఒంటరిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుండటంతో మండలాధ్యక్షుడు జగదీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి ఒకరికొకరు మిఠాయిలు పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

అభ్యర్థుల వారీగా సాధించిన ఓట్లు గద్వాల నియోజకవర్గం..

అభ్యర్థి పేరు	పార్టీ	ఓట్లు
బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి	బీఆర్ఎస్	94,097
సరిత	కాంగ్రెస్	87,061
బోయశివారెడ్డి	బీజేపీ	7,558
అతికూర్ రహమాన్	బీఎస్పీ	1,762
రంజిత్‌కుమార్	ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్	13,454
కె.కృష్ణ	భారతీయ స్వదేశీ కాంగ్రెస్	584
సుబ్బారావు	పిరమిడ్ పార్టీ	294
జి.సరిత	నవరంగ్ కాంగ్రెస్‌పార్టీ	263
మలిచేటి వెంకట్‌రెడ్డి	విద్యార్థుల రాజకీయ పార్టీ	207
ఈడిగ పరమేశ్వర్‌గౌడ్	స్వతంత్ర	2,826
రాఘవేంద్రుడు	స్వతంత్ర	1,143
బూడిద అనిల్‌కుమార్	స్వతంత్ర	838
రాజు గద్దెగోత్రం	స్వతంత్ర	778
ఎన్.వెంకటేష్‌నాయక్	స్వతంత్ర	692
కె.శ్రీనివాసులు	స్వతంత్ర	593
సరిత	స్వతంత్ర	514
ఉప్పరి రవికుమార్	స్వతంత్ర	445
బి.ఈశ్వర్	స్వతంత్ర	433
బీఆర్ తిమ్మప్ప	స్వతంత్ర	299
కె.శ్రీనివాసులు	స్వతంత్ర	241
నోటా		755

అలంపూర్ నియోజకవర్గం..

అభ్యర్థి పేరు	పార్టీ	ఓట్లు
కె.విజయుడు	బీఆర్ఎస్	1,04,060
ఎస్ఏ సంపత్ కుమార్	కాంగ్రెస్	73,487
ఆర్ఎస్ ప్రసన్నకుమార్	బీఎస్పీ	6,082
పి.రాజగోపాల్	బీజేపీ	4,711
పేరపోగు ప్రసంగి	పీపీఐ	1,152
అయ్యప్పగారి సునీల్	జీసీపై	795
లక్ష్మన్న	డీఎస్పీ	455
హెచ్.మద్దిలేటి	ఆలిండియా సమత పార్టీ	260
ఆర్‌పీ లింగన్న	ఏఐఎఫ్‌బీ	248
జీసన్న	స్వతంత్ర	1,263
పి.రాజు	స్వతంత్ర	1,085
హెచ్.విజయ్‌బాబు	స్వతంత్ర	863
కె.గోపాల్	స్వతంత్ర	325
నోటా		2,013

కాంగ్రెస్ పార్టీ విజయంతో సంబరాలు



మానవపాడు: తెలంగాణలో తొమ్మిదేళ్ల తరువాత విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తలు శాంతన్న, జయన్న, నాగరాజు, బసవరాజుల ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు ని ర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి, నృత్యాలతో సంబరాలు చేశారు. కార్యక్రమంలో జమ్మన్న, రాజు, తిక్కయ్య, వెంకటేశ్వర్లు, ఖాజా కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల బైక్ ర్యాలీ

ఉండవెల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ సంబరాలు నిర్వహించారు. మండలంలోని తక్కశిల, ఉండవెల్లి, గ్రామాల్లో కాంగ్రెస్ యువ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించి బాణాసంచా కాల్చి పురవీధులలో కార్యకర్తల సంబరాలు అంబరానంటాయి. సీఎం రేవంత్‌రెడ్డి అంటూ ఆనందంతో ర్యాలీ చేశారు.

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల, ఎర్రవల్లి మండలాల్లోని ఆయా గ్రామాల్లో ఆదివారం కాంగ్రెస్ నాయకులు సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 64 ఎమ్మెల్యే స్థానాలు గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుండటంతో అలంపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జోగుల రవి ఆధ్వర్యంలో ఎర్రవల్లి కూడలి, ఆయా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ఎవరూ అధైర్యపడొద్దు

- జెడ్పీ చైర్‌పర్సన్ సరిత

గద్వాల రూరల్: ఓడిపోయామని ఎవరు కూడా అధైర్యపడొదని.. అందరికి అండగా ఉంటానని కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి, జెడ్పీ చైర్‌పర్సన్ సరిత అన్నారు. ఆదివారం ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం కౌంటింగ్ సెంటర్ నుంచి నేరుగా తన నివాసానికి చేరుకొని పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఆ ఇద్దరూ ఏకమయ్యారు కాబట్టి వారు గెలుపొందారని పరోక్షంగా డీకే అరుణను ఉద్దేశించి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. ఎమ్మెల్యే కంటే పెద్ద పదవి తెచ్చుకొని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని తెలిపారు.

అలంపూర్‌లో 'విజయ'కేతనం

- విజయోత్సవ సంబురాలలో టీఆర్ఎస్ శ్రేణులు
- కార్యకర్తల్లో జోష్ నింపిన గెలుపు..
- గ్రామాల్లో ఆనందంలో నాయకులు, కార్యకర్తలు



సంబరాల్లో విజయుడికి గజమాలతో సత్కరిస్తున్న నాయకులు, అభిమానులు

అలంపూర్ నియోజకవర్గంలో రౌండ్ల వారీగా ఓట్ల లెక్కింపు

రౌండ్	బీఆర్ఎస్ అభ్యర్థి విజయుడు	కాంగ్రెస్ అభ్యర్థి సంపత్ కుమార్	బీజేపీ పి.రాజగోపాల్	మెజార్టీ
1	4789	4403	288	386
2	10236	8132	507	2104
3	15258	11827	690	3431
4	20115	14776	841	5339
5	26083	18212	1163	7871
6	31709	21149	1419	10560
7.	36826	25734	1570	11092
8	42804	28884	1951	13920
9	46877	32253	2166	14624
10	52066	35950	2361	16116
11	57318	39552	2535	17766
12	62199	42925	2753	19274
13	68251	46125	3133	22126
14	72500	49267	3364	23233
15	77116	51824	3527	25292
16	818527	55592	3704	26265
17	87261	59059	3857	28202
18	91881	62348	4118	29533
19	96309	65728	4226	30581
20	100423	69671	4490	30752
21	103770	72550	4630	31220

అలంపూర్: అసెంబ్లీ ఎన్నికలో భారీ మెజార్టీతో గెలుపొంది అలంపూర్‌కు విచ్చేసిన విజయుడికి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. జిల్లా కేంద్రంలోని లెక్కిపు కేంద్రం నుంచి వచ్చిన విజయుడికి ముందుగా అలంపూర్ చౌరస్తాలోని నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు విజయంతో వచ్చిన విజయుడికి మిఠాయిలు తినిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. బాణా సంచా కాల్చి సంబురాలు నిర్వహించారు. బీఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేసిన విజయుడు భారీ మెజార్టీతో గెలవడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆనందోత్సవాలు వెల్లివిరిశాయి. గ్రామ గ్రామాన టీఆర్ఎస్ శ్రేణులు సంబురాల్లో మునిగిపోయారు. రసవత్తరంగా సాగిన పోలింగ్, అభ్యర్థుల ప్రచారం, స్థానికంగా ఉన్న అంశాలతో ఫలితాలు ఉత్కంఠ భరితంగా ఉంటాయని భావించారు. కానీ ఓటర్లు బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలవడంతో బీఆర్ఎస్ అభ్యర్థి కోడెదూడల విజయుడు సునాయసంగానే విజయం వైపు దూసుకెళ్లడంతో శ్రేణులు సంబురాల్లో మునిగిపోయారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ విజయం సాధించినప్పటికి స్థానికంగా తిరుగు లేని మెజార్టీ ఓటర్లు ఇవ్వడంతో పెద్ద ఎత్తున బాణా కాల్చి సంబురాలు చేశారు.

ఎర్రవల్లిచౌరస్తా: ఎర్రవల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన విజయుడు అలంపూర్ నియోజకవర్గం నుంచి 30వేల పైచిలుకు మెజారిటీతో గెలుపొంది ఎమ్మెల్యేగా ఎన్నికవ్వడంతో ఆయా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు.

మానవపాడు: అలంపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజేయుడు గెలుపుతో మానవపాడు నాయకులు గొల్ల వెంకట్రాములు, దామోదర్‌రెడ్డి, చెన్నిపాడులో ఎంపీటీసీ స్వాములు, మద్దిలేటి, అరుణ్‌కుమార్‌లు సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పురుషోత్తం, కాటిక వెంకటేశ్వర్లు, మహేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విజయంతో భారీ ర్యాలీ

ఉండవెల్లి: మండలంలోని మండల కేంద్రం, తక్కశిల, కంచుపాడు, పుల్లూరు గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజేయుడు గెలవడంతో బాణా సంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు పురవీధులలో తిరుగుతూ బాణాసంచా కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు.

అయిజ: అసెంబ్లీ ఎన్నికల్లో అలంపూర్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ తరుపున విజేయుడు భారీ మెజార్టీతో గెలుపొందడంతో మండల కేంద్రంలో, వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యర్తలు ఆదివారం సంబరాలు నిర్వహించారు. మిటాయిలు పంచుకొని, బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేగా గెలుపొందిన విజేయుడిని పలువురు నాయకులు, కార్యకర్తలు అభినందించారు.

శాంతినగర్: అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా విజయుడు ఘన విజయం సాధించడంతో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు శాంతినగర్‌లో సంబరాలు చేసుకున్నారు. వడ్డేపల్లి పుర పరిధిలోని శాంతినగర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బాణాసంచా కాల్చుతూ మిఠాయిలు పంచుకున్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అలంపూర్ చౌరస్తాలో విజయుడికి ఘన స్వాగతం పలుకుతున్న నాయకులు



ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డిని సత్కరిస్తున్న నాయకులు



చెన్నిపాడులో బీఆర్ఎస్ కార్యకర్తల గెలుపు సంబరాలు



శాంతినగర్‌లో బాణా సంచా కాల్చుతున్న బీఆర్ఎస్ నాయకులు

శ్రీకాంతాచారికి ఘన నివాళి



శ్రీకాంతాచారి చిత్రపటం వద్ద నాయకుల నివాళి

గద్వాల అర్బన్: తెలంగాణ మలిదశ ఉద్యమంలో శ్రీకాంతాచారి బలిదానం ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిందని పలువురు కొనియాడారు. ఆదివారం శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో పలువురు యువకులు శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తన ప్రాణాలర్పించి యావత్ తెలంగాణ ప్రజల గుండెల్లో శ్రీకాంతాచారి అమరుడిగా నిలిచాడని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇమ్రాన్, సాయికిరణ్, భానుప్రకాష్, షరీఫ్, హరికృష్ణ ఉన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథాల పంపిణీ



బోయలగూడెంలో ప్రచారం నిర్వహిస్తున్న ప్రబోధ సేవా సమితి సభ్యులు

గట్టు: త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథాలను ఆదివారం బోయలగూడెంలో పంపిణీ చేశారు. త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక బింగిదొడ్డి కమిటీ సభ్యులు ఆదివారం బోయలగూడెంలో ప్రచారం నిర్వహించారు. కార్తీకమాసం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రంథాలను బోయలగూడెంలో అందజేశారు. కార్తీక మాసంలో డిసెంబర్ 12 వరకు అందరూ దీపారాధన చేయాలని, యోగ సాధన చేయడానికి గుర్తుగా దీపం వెలిగించాలని తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు లక్ష్మణ్, కమిటీ సభ్యులు ఈరన్న, వెంకటేష్, రామచంద్ర, జయమ్మ, నర్సమ్మ, పద్మమ్మ, జములమ్మ పాల్గొన్నారు.

వైభవంగా అమ్మవారి రథోత్సవం

గట్టు: మండల కేంద్రంలో కొలువుదీరిన అంబా భవానీ మాత బ్రహ్మోత్సవాలు కనుల పండువగా కొనసాగుతున్నాయి. భక్త జన సంద్రం మధ్య భవానీ మాత అమ్మవారి రథోత్సవం శనివారం అర్ధ రాత్రి ఘనంగా నిర్వహించారు. అమ్మవారి రథాన్ని భక్తులు భక్తి పారవశ్యంతో లాగారు. రథోత్సవం చావిడి దగ్గరున్న లక్ష్మీవేంకటేశ్వర స్వామి దేవాలయం వరకు కొనసాగింది. ఆలయంలో రాత్రి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో గట్టు-2 ఎంపీటీసీ కృష్ణ, ఎస్ఎస్‌కే సమాజ్ అధ్యక్షుడు పెద్దఅంబుసా, ఆలయ కమిటీ సభ్యులు పాపురం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



గట్టులో కొలువు తీరిన భవానీ మాత

చిల్డ్రన్స్ క్రిస్టమస్ సెలబ్రేషన్స్



నృత్య ప్రదర్శనలు చేస్తున్న చిన్నారులు

ధరూరు: క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని ఆయా గ్రామాల చర్చిల్లో చిల్డ్రన్స్ క్రిస్టమస్ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎంబీ షాలేం చర్చిలో ఆదివారం చిన్నారులు క్రీస్తు జననానికి సంబంధించిన పాటలకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేశారు. డిసెంబర్ మొదటి నెల కావడంతో బల్లారాధన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా బైబిల్ ప్రవచనాల ఆధారంగా పాస్టర్ సీపీ ప్రసాద్ క్రైస్తవులకు వివరించారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

జూరాలకు స్వల్ప ఇన్‌ఫ్లో

ధరూరు: ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న ఇన్‌ఫ్లోలు స్వల్పంగా కొనసాగుతున్నట్లు పీజేపీ అధికారులు తెలిపారు. ఆదివారం రాత్రి 7గంటల వరకు ప్రాజెక్టుకు కేవలం 1,487 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉన్నట్లు పీజేపీ అధికారులు తెలిపారు. ఆవిరి రూపంలో 88 క్యూసెక్కులు, కోయిల్ సాగర్‌కు 315 క్యూసెక్కులు, ఎడమ కాలువకు 390 క్యూసెక్కులు, కుడి కాలువకు 338 క్యూసెక్కులు ప్రాజెక్టు నుంచి మొత్తం 816 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టు పూర్తి స్థాయి నీట్టిం 9.657 టీఎంసీలు కాగా, ప్రస్తుతం ప్రాజెక్టులో 7.740 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు.

జాతరకు భక్తుల విరాళం

గట్టు: మండలకేంద్రంలో నిర్వహిస్తున్న అంబా భవానీ మాత ఉత్సవాలకు కర్నూలు జిల్లా కొడుమూరుకు చెందిన ఎస్ఎస్‌కే సమాజ్ భక్తులు రూ.60 వేల విరాళాన్ని ఆదివారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కొడుమూరుకు చెందిన నాగరాజు, రవికుమార్, శ్రీనివాసులు, లక్ష్మణ్, శ్రీనివాసులు భక్తులు జాతర ఉత్సవాల నిర్వాహణకు ఎస్ఎస్‌కే సమాజ్ అధ్యక్షుడు కేపీ అంబుసాకు రూ.60 వేలు అందజేశారు. దాతలకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలను తెలిపి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



విరాళం అందజేస్తున్న కొడుమూరు భక్తులు